వీరభద్రస్వామి ఆలయంలో పూజలు

పూజలు చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 1: కార్తిక మాసం ముగింపు, అమావాస్య సందర్భంగా షాద్‌నగర్ మున్సిపాలిటీలోని శివ మారుతిగీతా అయ్యప్ప మందిరంలోని వీరభద్రస్వామికి శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ప్రతి నెలా అమావాస్య రోజున స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి నందీశ్వర్, కోశాధికారి కృష్ణయ్య, అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

సీపీఐ నేత బాల మల్లేశ్‌కు ఘన నివాళి

మల్లేశ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

మొయినాబాద్, డిసెంబర్ 1: సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాలమల్లేశ్ మరణం పార్టీకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి అన్నారు. మల్లేశ్ గుండెపోటుతో మృతి చెందగా ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మాజీ మండల కార్యదర్శులు రవికుమార్, మోహన్‌రెడ్డి, మండల సీపీఐ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజూల, సీపీఐ శంకర్‌పల్లి మండల కార్యదర్శి సుధీర్, నాయకులు మల్లేశ్, యాదయ్య పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేటలో..

పెద్దఅంబర్‌పేట : కమ్యూనిస్ట్ నేత బాలమల్లేశ్ మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి పేర్కొన్నది. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు వేణుగోపాల్‌చారి, నవనీత, నర్సింహ, అరుణ, ప్రసాద్, యాదగిరి, నారాయణ రెడ్డి, వెంకన్న, పుల్లయ్య, రాములు, రాజుగౌడ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

యువకులకు షూ, టీషర్ట్స్ పంపిణీ

మాడ్గుల, డిసెంబర్1: మండలంలోని నల్లావారిపల్లి గ్రామానికి చెందిన యువకులకు తెలంగాణ బ్లాక్ వాయిస్ సంస్థ అధ్యక్షుడు గోవిందు శ్రీధర్ షూ, టీషర్ట్స్‌లు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలోని దార్ల మహేశ్, మల్లేశ్, వరుణ్, జగదీశ్, సిద్దు పాల్గొన్నారు.

గీతను సన్మానిస్తున్న ఆమనగల్లు మాజీ వైస్ ఎంపీపీ

ఏఎంసీ చైర్‌పర్సన్‌కు సన్మానం

ఆమనగల్లు, డిసెంబర్ 1: ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులైన యాట గీతను ఆదివారం ఆమనగల్లు మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలిద్దాం

ర్యాలీని ప్రారంభిస్తున్న షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 1: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎయిడ్స్ సోకిన వ్యక్తితో కలిసి మాట్లాడడం, తినడం ద్వారా ఈ వ్యాధి సోకదన్నారు. ఎయిడ్స్‌ను నిర్మూలిద్దామని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారి ప్రవీణ, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, హెల్త్‌అసిస్టెంట్ రెడ్యానాయక్, సిబ్బంది రమేశ్, రవికుమార్, మల్లేశ్, ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల, చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

మాదిగ జేఏసీ నాయకులు

తుర్కయాంజాల్, డిసెంబర్ 1: ఈ నెల 10న ఇబ్రహీంపట్నంలో జరుగనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ నాయకుడు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో మాదిగ జేఏసీ నాయకుల సమావేశం జేఏసీ నాయకులు పురుషోత్తం, ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి మాదిగలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కాశీం పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు బాబు, రమేశ్, బాలరాజ్, బాలకిషన్, రఘు, అర్జున్, రమేశ్, అశోక్, కుమార్, యాదయ్య, బాబు, సతీశ్, జగదీశ్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మాదిగ జేఏసీ సభ్యులు

రెండ్రోజులు పత్తి కొనుగోలు బంద్

చేవెళ్లటౌన్, డిసెంబర్ 1: 2నుంచి 3వ తేదీ వరకు పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున, సీసీఐలో స్థలం కూడా సరిపోనందున (రెండు రోజులు) 2 నుంచి 3వ తేదీ వరకు చేవెళ్ల మండంలోని దామరిగిద్ద వద్ద ఉన్న శ్రీనివాస్ కాటన్ మిల్ (సీసీఐ)లో పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

డ్రైనేజీ ట్రంక్‌లైన్‌కు నిధులివ్వండి

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 1: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం, పరిసర 12 కాలనీలకు సంబంధించిన డ్రైనేజీ ట్రంక్ లైన్ అవుట్‌లెట్ పనుల కోసం నిధులు కేటాయించాలని ఆయా కాలనీల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. డీపీఆర్ పనులు పూర్తయ్యాయని, వీలైనంత త్వరగా నిధులు తెప్పించేందుకు కృషి చేయాలని విన్నవించారు. వెజ్-నాన్ వెజ్ మార్కెట్ పనులు త్వరలో ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు భాస్కరాచారి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణాచారి, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.



పంతూనాయక్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ శ్రేణులు

పంతూనాయక్ సేవలు

మరువలేనివి

కడ్తాల్, డిసెంబర్ 1: నియోజకవర్గంలోని గిరిజనుల అభివృద్ధికి మాజీ ఎంపీపీ, మైసమ్మతల్లి ఆలయ ట్రస్ట్ మాజీ చైర్మన్, రమావత్ పంతూనాయక్ చేసిన సేవలు మరువలేనివని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మైసిగండిలో పంతూనాయక్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసిగండి గ్రామంలో పంతూనాయక్ విగ్రహంతోపాటు ఆయన ఘాట్‌కు... పంతూనాయక్ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధికి పంతూనాయక్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అదే విధంగా మండల కేంద్రంలో పంతూనాయక్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైసమ్మతల్లి ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలీ, తహసీల్దార్ ఆర్సీ జ్యోతి, భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, నాయకులు పాల్గొన్నారు.

మాలల హక్కుల కోసం పోరాడుతాం

షాబాద్, డిసెంబర్ 1: మాలల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని మాల సంక్షేమ సంఘం రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. ఆదివారం నగరంలోని సికింద్రాబాద్‌లో జరిగిన మాలల మహాసింహగర్జన కార్యక్రమానికి షాబాద్ మండలం నుంచి మాల సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు మల్కాపురం పెంటయ్య, పెండ్యాల రామచందర్, కృష్ణ, రంగాపురం వెంకటేశ్, బాల్‌రాజ్, నర్సింహులు, మహేందర్, మల్లేశ్, ప్రవీణ్, శేఖర్ పాల్గొన్నారు.

ఆమనగల్లు : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాలల సింహగర్జనకు ఆమనగల్లు మండల కేంద్రం నుంచి మాలలు బయలుదేరి వెళ్లారు. అంతకుముందే ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు మల్లయ్య, చంద్రయ్య, నర్సింహ, దేవేందర్, రమేశ్, జగన్, రాజు, చెన్న కేశవులు, వెంకటేశ్, యాదయ్య ఉన్నారు.

చేవెళ్లటౌన్ : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాలల సింహగర్జన సభకు అంబేద్కర్ సంఘం నాయకులు చేవెళ్ల నుంచి ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘాల నాయకులు పూలమాలలు వేసి తరలి వెళ్లారు.



షాబాద్ : మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో మాలల మహాసింహగర్జనకు తరలివెళ్తున్న సంఘం నాయకులు

ఆమనగల్లు : సింహగర్జనకు బయలుదేరుతున్న మాల మహానాడు నాయకులు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సంఘం నాయకులు

పెద్దవాగులో పడి మహిళ మృతి

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 1 : ఇబ్రహీంపట్నం పెద్దచెరువుకు సంబంధించిన పెద్దకాల్వలో పడి ఓ మహిళ మృతిచెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోచారంలో జరిగింది. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామానికి చెందిన గ్యార చెన్నమ్మ (60) కొన్నిరోజులుగా మానసిక సమస్యతో పాటు చెవుడు, కంటి సమస్య ఉండడంతో తీవ్ర ఇబ్బందికి గురవుతుందని, శనివారం మధ్యాహ్నం ఇంట్లోనుంచి వెళ్లి తిరిగి రాలేదు. మృతురాలి కుమారుడు మహేందర్ నాగన్‌పల్లి గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికివచ్చి చూసేసరికి తల్లి కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు చెన్నమ్మ ఆచూకీ కోసం గాలింపు చేపట్టగా, పోచారం సమీపంలోని పెద్దవాగులో ఓ మహిళ మృతదేహం ఉన్నట్లు ఆదివారం గుర్తించారు. ఈ మేరకు మృతురాలి కుమారుడు మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చూరీకి తరలించామని తెలిపారు.

మారుతీనగర్‌లో అన్నదానం

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 1: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం మారుతీనగర్ కాలనీలో శ్రీ శృంగేరి పీఠం సహస్ర నామ పారాయణ బృందం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రకమంలో కాలనీ ప్రెసిడెంట్ భాస్కరాచారి, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, రమణ, రాజేశ్, మహీధర్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, లలితాభువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాస చివరి రోజును పురస్కరించుకుని దీపాలతో స్వామిని అలంకరించారు. ఉదయం నుంచి పూజలు చేశారు.

కొత్తూరు హనుమాన్ ఆలయంలో..

కొత్తూరు : అయ్యప్ప సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో కొత్తూరు హనుమాన్ ఆలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభమయింది. ప్రతి ఏటా డిసెంబర్ 1 నుంచి 5 వరకు కొత్తూరు హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రారంభమయిన అన్నదానం డిసెంబర్ 5 వరకు కొనసాగుతుంది. మొదటి రోజు అన్నదాన కార్యక్రమం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదారం నర్సింహాగౌడ్, సోమ్లానాయక్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ఎర్రవల్లి నాగరాజుచారి, జె శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణగౌడ్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కొత్తూరు: భిక్ష చేస్తున్న అయ్యప్పస్వాములు

ఉద్యోగ విరమణ సహజం

రాజేంద్ర ప్రసాద్‌ను సిబ్బందితో కలిసి సన్మానిస్తున్న ఎక్సైజ్ సీఐ బధ్యానాథ్‌చౌహాన్

ఆమనగల్లు, డిసెంబర్ 1: ఉద్యోగికి ఉద్యోగ విరమణ సాధారణమని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బధ్యానాథ్ చౌహాన్ అన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లలో వివిధ హోదాలో విధులు నిర్వర్తించి ప్రస్తుతం ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాజేంద్ర ప్రసాద్ ఆదివారం పదవీ విరమణ కావడంతో ఎక్సైజ్ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ ఐలు కృష్ణప్రసాద్, అరుణ్‌కుమార్, స్వప్న, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

యువ కవికి ఘన సత్కారం

మాడ్గుల, డిసెంబర్1: మండలంలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన చాట్ల రామలింగం కవి విజయవాడలో ఆదివారం జరిగిన జాతీయ శత కవుల సమ్మేళనంలో రామలింగం కవి నాన్న కవిత శీర్షికతో కవిత గానం చేసి ప్రతిభ చాటారు. జాతీయ కవుల నుంచి రామలింగంకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు.

కవి రామలింగంను సన్మానిస్తున్న జాతీయ కవులు

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

లక్ష్మారెడ్డి, భాగ్యలక్ష్మి (ఫైల్)

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 1 : మండల పరిధి మీర్జాగూడ గేట్ సమీపంలోని హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో భార్యాభర్తలు మృతి చెందారు. చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామానికి చెందిన మేకల లక్ష్మారెడ్డి (58), భార్య భాగ్యలక్ష్మి (55) ఆదివారం దేవరంపల్లి గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో మీర్జాగూడ గేట్ సమీపం లోకి రాగానే కారు, లారీ ఢీ కొనడంతో భార్యాభర్తలు మృతి చెందారు. మేకల లక్ష్మారెడ్డి బీడీఎల్‌లో ఉద్యోగి. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

118 జీవోను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాలనీ సంక్షేమ సంఘాల ఫోరం నాయకులు

బాధిత కాలనీ సంక్షేమ సంఘాల ఆగ్రహం

వనస్థలిపురం, డిసెంబర్ 1 : మధ్య తరగతి ప్రజల రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 118 జీవోను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని బాధిత కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఎస్కేడినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది ఐక్యవేదిక ఏర్పాటు చేసి, పని గట్టుకుని విషపూరిత ప్రచారం చేస్తున్నారన్నారు. తమ కష్టాలు పూర్తిగా తెలిసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కింది స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు సమస్యను వివరించి ఎంతో శ్రమించి జీవోను తీసుకొచ్చారన్నారు. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు సహకరించారన్నారు. కాంగ్రెస్ వచ్చాక తమ ఆశలపై నీరు జల్లడంతోపాటు అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే కరపత్రాన్ని ముద్రించి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. జీవో నంబర్ 118ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీసీఎల్ఏ అధికారులను కలిసి సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. మధుయాష్కిని నమ్ముకుంటే నట్టేట మునుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘాల ఫోరం నాయకులు పుల్లారెడ్డి, పోగుల రాంబాబు, చీమర్ల కృష్ణారెడ్డి, ముత్యంరావు, రాజిరెడ్డి, సతీష్ చౌదరి, శ్రీనివాస్‌గౌడ్, జగన్మోహన్‌రెడ్డి, యాదగిరి, రాజు యాదవ్, కృష్ణారావు, జానకిరామారావు, గోపాల్‌రావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలను గుర్తిస్తాం

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రతి గడపకూ మున్సిపల్ సిబ్బంది వెళ్తున్నారని కమిషనర్ సరస్వతి తెలిపారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న సమస్యలను రికార్డు చేసుకొని దశల వారీగా పరిష్కారం చేయడానికి చొరవ తీసుకుంటున్నామన్నారు. ఏ కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి మున్సిపల్ దృష్టికి తీసు కెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, అధికారులు తదితరులు ఉన్నారు.

– బడంగ్‌పేట, డిసెంబర్ 1:

బాలమల్లేశ్ మృతి పార్టీకి తీరనిలోటు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 1 : కామ్రేడ్ బాలమల్లేశ్ మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. శంషాబాద్ పట్టణంలో సీపీఐ రాష్ట్ర నాయకుడు బాలమల్లేశ్ శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం బాలమల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 12 ఏండ్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి పార్టీని ముందుకు నడిపించారాని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, యాదగిరి, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, డిసెంబర్ 1 : కాలనీల్లో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్‌రావు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని గణేశ్‌నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై కాలనీవాసులు ఆదివారం బీఆర్ఎస్ నేత సతీశ్‌రావును కలిసి విన్నవించారు.

బ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులకు సన్మానం

మియాపూర్ : నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన బ్రాహ్మణ సేవా సంఘం కేంద్ర కమిటీ ప్రతినిధులను నిజాంపేట, బాచుపల్లి కామాక్షి బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కామాక్షి బ్రా హ్మణ సంఘం ప్రతినిధులు నర్సింహారావు, సుధాకర్, కరుణాకర్, శంకర్, శ్రీనివాస్, రామారావు, పీఆర్‌కే మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా గణపతి సహస్రాభిషేకం

మలక్‌పేట, డిసెంబర్ 1: కార్తిక మాస చివరిరోజు అమావాస్యను పురస్కరించుకొని పాత మలక్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ కాలనీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం గణపతి సహస్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు వందమంది బ్రాహ్మణులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక సమన్వయకర్త వినోద్‌కుమార్ మహావాది ఆధ్వర్యంలో వేద పండితులు రఘు కిశోర్, రమణ ప్రసాద్, శ్యాం ప్రసాద్, పల్లి మనోహర్, విఠల్, గిరిలు గణపతి సహస్ర రుద్ర నమకం, చమకం, శ్రీ సూక్త పురుష సూక్త, దేవీ సూక్త, మన్యు సూక్త, దశ శాంతులతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అథర్వ శీర్ష పఠనాన్ని గావించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సురేష్, లక్ష్మణ్, హేమా, సుజాత,శోభ, వసుందర తదితరులు పాల్గొన్నారు.